



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 303 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 20-02-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00



## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో

-మిగతా 2 లో

## మంచి ఫలితాలు సాధించారు

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సీఎం, మంత్రులకు అభినందన**

- ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండు గంటల పాటు సీఎం, మంత్రుల భేటీ
- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- మేడారం జాతర నిర్వించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ

-మిగతా 2 లో



## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని

-మిగతా 2 లో



## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్

-మిగతా 2 లో

## త్వరలో తెలంగాణసహా 22 రాష్ట్రాల్లో 'సర్'..

- సరైన డాక్యుమెంట్లు లేని ఓట్లను తొలగింపు
- సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,


నిజమైన ఓటర్లను గుర్తించేందుకు, అర్హతలేని, అక్రమ ఓట్లను తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ వంటి రాష్ట్రాల్లో 'సర్'ను పూర్తి చేసింది సీఈసీ. ఇప్పుడు మిగతా రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా 'సర్' చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో తెలంగాణ కూడా ఉంది.మన రాష్ట్రంతోసహా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈసారి 'సర్' చేపడుతారు. ఇప్పటికే కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతోపాటు మిగిలిన రాష్ట్రాల్లోనూ 'సర్' నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్త 'సర్' మొదలవుతుంది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో కొనసాగుతోంది. బిహార్‌లో ముగింపు దశకు చేరుకుంది. ఢిల్లీ, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లదాఖ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, అరుణాచల్ ప్రదేశ్,

-మిగతా 2 లో





## 21 నుంచి 24 వరకు వడగండ్ల వానలు..

- హెచ్చరించిన వాతావరణ శాఖ
- రుతువుల మార్పిడితో కురిసే అవకాశం




## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

**పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు**



- క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం
- వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పుడ చూపిస్తాం
- మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..
- జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

ఆదిలాబాద్,ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా

-మిగతా 2 లో



## అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

- వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు
- రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి
- దోచుకో..పంచుకో..తినుకో
- ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు

అమరావతి,

మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్టానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పలపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్దాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు..

-మిగతా 2 లో



## కేసీఆర్ జాతిపిత అని చెప్పకోవడానికి సిగ్గుండాలి

- జాతిపిత గాంధీతో కేసీఆర్ కు పోలికాన
- ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..
- ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు
- కేసీఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి

జనగామ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత

-మిగతా 2 లో

## తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

- షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం
- ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు
- హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో,

-మిగతా 2 లో



# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ



మొదటి తరువాయి

దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

మొదటి తరువాయి

అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

మొదటి తరువాయి

పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.


## త్వరలో తెలంగాణసహా 22 రాష్ట్రాల్లో 'సర్'..

మొదటి తరువాయి

చండీగఢ్, దాద్రా అండ్ నగర్ హవేలి, డామన్ అండ్ డియులో ఏప్రిల్ నుంచి 'సర్' చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 'సర్'లో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్లను గుర్తిస్తారు. ఆ ఇంట్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఆధార్ వంటి ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు సమర్పించి ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చు. సరైన డాక్యుమెంట్లు లేని ఓట్లను తొలగిస్తారు.

## 21 నుంచి 24 వరకు వడగండ్ల వానలు..

హెచ్చరించిన వాతావరణ శాఖ రుతువుల మార్పిడితో కురిసే అవకాశం



హైదరాబాద్, రాష్ట్రంలో మూడ్రోజులపాటు పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మారిన వాతావరణ పరిస్థితు ల కారణంగా ఈ నెల 21 నుంచి 24 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కు రిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. 22న ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లా ల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా ఉరుములు, మెరుపులతో గాలివానలు బీభత్సం సృష్టించే అవకాశాలున్నట్టు తె లిపింది. హైదరాబాద్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని, నె లాఖరు వరకు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

# మంచి ఫలితాలు సాధించారు

మొదటి తరువాయి



కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

మొదటి తరువాయి



చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మీ, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.

# కేసీఆర్ జాతిపిత అని చెప్పకోవడానికి సిగ్గుండాలి

మొదటి తరువాయి

అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

మొదటి తరువాయి

బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై కోడ్ ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లొకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా సబ్జెక్టులకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలు సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు.

## అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

మొదటి తరువాయి

ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**అమ్రాబాద్/అచ్చంపేట, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శివాజీ మహారాజ్ యుద్ధ తంత్రాలతో మొఘలాయిని వణికించిన వీరుడు మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, రైతు సంక్షేమం, పారదర్శక పాలనకు పునాది వేసిన యుగపురుషుడని వక్తలు పేర్కొన్నారు. ఆయన నిర్మించిన స్వరాజ్యం ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది అని, మహాత్మా జ్యోతిబాపూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు ఆయన వారసత్వాన్ని లోతుగా విశ్లేషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగుర్ల కోటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జక్క బాలకృష్ణయ్య, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్, అశోక్, సామా అనిల్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. అదే రోజు నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి. ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ ఆనందోత్సవాలతో శివాజీ మహారాజ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా మియా, అశు, వెంకటేష్, ఉస్మాన్, శంకర్, శ్రీనివాసచారి, ముస్తాక్, అక్బర్, అఖిల్, జాంగీర్, అజ్జు, బురాన్, చందు, హరి సింగ్, షాన్ పాషా, లక్ష్మయ్య, అశోక్, షబ్బీర్, కాజా, శివ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ టైం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో రంజాన్ మాసం టైం టేబుల్ క్యాలెండర్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన రంగాపూర్ గ్రామంలోని హజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఆవరణలో కొత్త సమఖానా భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మాత్ ఉల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దైవభక్తితో సాగే రంజాన్ మాసం ఆధ్యాత్మికత, భక్తి భావన వెల్లివిరుస్తుందని, అచ్చంపేట నియోజకవర్గం గంగాజమునా తెహజీబ్‌కు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు, సౌభ్రాతృత్వ భావనలు మరింతగా పెంపొందాలని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణం



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ బరిగెల శ్రీకాంత్ నిర్మాణ పనులను పరిశీలించి, ఈ భవనం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేనయ్య యాదవ్, వార్డు సభ్యురాలు మంజుల రాఘవరెడ్డి, గ్రామ సెక్రటరీ నాగేష్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ దశ సర్పంచ్‌ల శిక్షణా సదస్సు ప్రారంభం




**పెదపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెదపల్లి మదర్ థెరెసా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు రెండవ దశ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అంతర్గాం, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, రామగిరి, మంథని, ముత్తారం మండలాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షకులుగా డీఎల్‌పీఓ పెదపల్లి దేవకి దేవి, డీఎల్‌పీఓ మంథని కొమురయ్య, ఏపీడీ సత్యనారాయణ, సంబంధిత మండల పంచాయతీ అధికారులు, ఎస్‌బీఎం రాఘవులు, ఈసీ అయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన నిర్వహణకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సర్పంచ్‌లకు చట్టం, రాష్ట్ర--కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఏడు మండలాల సర్పంచ్‌లు తప్పకుండా హాజరై ఈ శిక్షణను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

## కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం మేయర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతనంగా ఎన్నికైన రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు కార్పొరేటర్లు ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, వడ్లూరి రవి, గడ్డం రమ శ్రీనివాస్, చిదురాల నాగరాజు, ధూళికట్ట సతీష్, నాయకులు దాసరి విజయ్, అజయ్ సింగ్, కుడిదెల శివ, కారెంగుల సురేష్, సన్నీ, గుడికందుల రవి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లోనే సులభంగా పన్నులు చెల్లించవచ్చు



**అచ్చంపేట, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు కోటి 62 లక్షల రూపాయల ఆస్తి పన్నులు వసూలు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ మురళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు కార్యాలయానికి రాకుండా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే సులభంగా పన్నులు చెల్లించవచ్చని సూచించారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా పట్టణంలో వసతులు కల్పన, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు యూనిఫాం పంపిణీ



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
6వ డివిజన్ గుంటూరుపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మ్యాకల వెంకటేష్ పాల్గొని చిన్నారులకు స్కూల్ యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సాయవేణి సదానందం, పుట్టపాక శ్రీధర్, వెంగళదాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు






**ఆరుట్ల, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆరుట్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ మంచాల మండల అధ్యక్షుడు, ఆరుట్ల ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ పాల్గొన్నారు. అదే రోజు చిన్నగుంటపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా రక్తదానం కార్యక్రమం జరిగింది. రక్తదాత ధ్యానం ప్రవీణ్ కుమార్ 72వ సారి, ధ్యానం గౌతం కుమార్ 4వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండర్ కాగితాల మధు, నవీన్ కుమార్, వివేకానంద యూత్ అధ్యక్షుడు వాకిటి నీలందరు, రెవెన్యూ శాఖ మహేష్, వాకిటి సుదర్శన్, శివకుమార్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, లక్ష్మీ, మేఘనతో పాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## నల్లమల్ల అడవిలో చెలరేగిన మంటలు






**అమ్రాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బ్రహ్మగిరి రేంజ్ తాటి గుండాల సెక్షన్ సమీపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండల తీవ్రత, పొడి గడ్డి పేరుకుపోవడంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మంటల సమాచారం అందిన వెంటనే అటవీశాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ బ్లోయర్లు, ఇతర పరికరాలతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అడవి సంపద, వన్యప్రాణులకు నష్టం కలగకుండా అధికారులు జాగ్రత్త లు తీసుకుంటున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అటవీ సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## శౌర్యానికి ధైర్యానికి ప్రతీక శివాజీ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
శౌర్యానికి, ధైర్యానికి ప్రతీక శివాజీ మహారాజ్ అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. గురువారం ఆ మనగల్లు లో ఆయన జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మొగల్ సామ్రాజ్యంను బద్దలు కొట్టిన గొప్ప వీరుడు శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప త్య నాయక్, కౌన్సిలర్లు , ఏబీవీపీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు, అరెకటిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బీసీ గురుకుల ఎంజేపీ విద్యార్థులు



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పటాన్‌చెరు మండలంలోని చిన్నకంచర్లలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ఎచ్. సాయి ప్రణీత్ 80.95%, జె. దేనిష్ కార్తీక్ 79.42%, డి. కార్తీక్ 76.66% పర్సంటైల్ సాధించారు. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం గర్వకారణమని ప్రిన్సిపాల్ బి. స్రవంతి పేర్కొన్నారు. విద్యార్థుల నిరంతర శ్రమ, అధ్యాపకుల నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆమె అన్నారు. వచ్చే సంవత్సరంలో మరింత మెరుగైన ర్యాంకులు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఏటీపీ రేఖాలక్ష్మి, అధ్యాపక బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు.. నవతరానికి ఒక స్ఫూర్తి ఛత్రపతి శివాజీ

ఉప సర్పంచ్ కాలే శ్రీశైలం



**యాచారం , ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన హిందూ నాయకుడని, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు ఉప సర్పంచ్ కాలే శ్రీశైలం. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా తమ్మలోనిగూడ గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ కాలే శ్రీశైలం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సంద్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , బూతు సభ్యులు12. వ బూతుగౌర శ్రీశైలం,13 వ బూతు గంగల శేఖర్ మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణకు ఖడ్గం ఎత్తిన వీరుడు,స్వరాజ్య స్వప్నానికి ప్రాణం పోసిన మహానేతగా శివాజీ మహారాజ్ నిలిచారని కొనియాడారు. అన్యాయానికి ఎదురు నిలిచిన ఆత్మగౌరవ ప్రతీకగా ఆయన జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ, ఎబివిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి ఉత్సవాల సందర్భంగా మారి కార్తీక్ ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నుండి నాగనూల్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ మాతృభూమి రక్షణ కోసం మొగలాయలతో నిరంతరం పోరాడి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని, ఆయన చరిత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ పేరు వినగానే హృదయాలు ఉప్పొంగుతాయని, ఆయన చూపిన మార్గం తరతరాలకు ఆదర్శమని అన్నారు. ఈ ర్యాలీలో రెండు నుండి మూడు వందల బైకులతో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్కు సన్మానం



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బొమ్మకల్ 6వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన మేకల వెంకటేష్‌ను డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ కులస్తులు గొంగడి కప్పి ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కురుమ సంఘం అధ్యక్షుడు బాగోతం బీరయ్య, మేకల బీరయ్య, దయ్యాల పోచాలు, పెద్ది కనకయ్య, పెద్ది నరసయ్య, రాజమల్లు, పెద్ది రాయుడు, మేకల కనకయ్య, చంద్రయ్య, బీరయ్య, శంకర్, సంపత్, రమేష్, రాజయ్య, లస్మయ్య, పెద్ది మల్లేశం, పరశురాములు, పెద్ది లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్, ఆంజనేయులు మరియు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యసాగర క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవం



**ఆమనగల్లు, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలంలోని రామునుంతల గ్రామపంచాయతీ పరిధిలోని అయ్య సాగర క్షేత్రం నందు వెలసిన శ్రీ త్రిపురాంతక భద్రకాళి సమేత, వీరభద్ర స్వామి, సరస్వతి,శ్రీ రామాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం పెద్దతేరు కార్యక్రమం , అనంతరం స్వామి అమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి భక్తులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ప్రతిరోజు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలు, ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా పచ్చటి తోరణాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ దేవాలయం చుట్టూ దట్టమైన చెట్లతో అడవిని తలపిస్తోందని, ఆ పచ్చటి చెట్ల మధ్యలో ఈ దేవాలయం కనులకు నాయినానందకరంగాను, ప్రకృతి రమణీయతను కలిగి ఉంటుందని భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామునుంతల సర్పంచి శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, కోనాపూర్ ఉపసర్పంచి రమేష్, నర్సిరెడ్డి ,వైద్యనాథ్ ,శ్రీనాథ్, పరమేష్ ,జిత్య, శ్రీను, విజయ్ కుమార్,అర్చకులు శేఖర్, మెగావత్ సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు

-రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది.
-మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్.






**దేవరకొండ ఫిబ్రవరి 19.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా,పిఏపల్లి మండలం, అంగడిపేట గెట్ వద్దబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రైతు ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు అనికేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది,రైతు రాజ్యం కాదు కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం,
కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారు. కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులకు2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారని,15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారని వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు. వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు. మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియాని బుక్ చేసుకోగలుగుతారు అని ప్రశ్నించారు. యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలని యూరియా యాప్ వల్ల రైతులు
యూరియా విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వినియోగించుకోలేక పోతున్నారని మండిపడ్డారు.


## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు



**దేవరకొండ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని నిఅంజయ్య కాలనీ చౌరస్తాలో విగ్రహానికి ప్రజా సంఘాలు ఘనంగా నివాళులు అర్పించాయి. అంబేద్కర్ యువజన సంఘం, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ కంబాలపల్లి వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర ఆంజనేయులు, ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కొత్తెం సహదేవుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ పరమత సహనంతో పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి రాజా, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, దేశభక్తికి మారుపేరు అని కొనియాడారు. ఆయన ధర్మనిరతి, సర్వమత సమభావన నేటికీ ఆచరణీయమని, తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మొగల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడిగా నిలిచిన శివాజీ మహారాజ్ స్త్రీ గౌరవానికి ప్రతిరూపమని, ధర్మపాలనకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్, వికలాంగుల సంఘం నాయకులు వీరయ్య, ఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షుడు పొట్ట ప్రభు, ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ కొండ్రపల్లి పెద్ద నగేష్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కొండ్రపల్లి నగేష్, సలాం, మద్దిమడుగు నవీన్ కృష్ణ, ఎర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీ


ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్.



**దేవరకొండ ఫిబ్రవరి 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణం కొండమల్లేపల్లిలో పాత ఊరు హనుమాన్ నగర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించారు .అనంతరం జనసేన పార్టీ నాయకులు కొత్తగొల్ల నరేష్ మాట్లాడుతూ,చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా విగ్రహముతో ర్యాలీ ఘనంగా ఆటపాట డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించుకుంటాము, ప్రతి ఒక్క హిందువు దేశం కోసం దేశ రక్షణ కోసం మన ఇంటి ఆడబిడ్డల జోలికి ఎవరన్నా వచ్చినా గాని మన గుడిలో గాని మన ధర్మం జోలికి గాని ఎవ్వరు వచ్చిన ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీ లాగా ప్రతి ఒక్కరు ఎదురు తిరిగి మన ధర్మాన్ని మన దేశ భవిష్యత్తును కాపాడుతూ ఉండాలని కోరుతున్నాను అని అన్నారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చందు నాయక్ విచ్చేసినందుకు వారికి హిందూ సాంప్రదాయంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో,జనసేన పార్టీ నాయకులు బోడ కృష్ణ, కంటి వైద్యులు శివకుమార్, బచ్చు నారాయణ, బచ్చు ఆంజనేయులు జనసేన పార్టీ నాయకులు కార్తీక్, శరత్, తాళ్ల గోపి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్‌లో కలహాల కలకలం

### వాస్తు దోషమా? వైఖరి దోషమా?




**వనపర్తి,ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లాలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పరిస్థితి గత కొంతకాలంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఒకప్పుడు కార్యకర్తల ఏకమైపాటుతో నిలిచిన పార్టీ, ఇప్పుడు అంతర్గత విభేదాలతో వార్తల్లో నిలవడం ఆందోళనకరం. డీసీసీ కార్యాలయం ప్రారంభం ఏకతకు బదులు విభేదాలా? కొత్తగా ప్రారంభించిన డీసీసీ కార్యాలయం పార్టీకి బలాన్నివ్వాలి. కానీ కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, ప్రారంభం తర్వాత విభేదాలు మరింత బహిర్గతమయ్యాయి. కొందరు పెద్దలు దీనిని "వాస్తు సమస్య"గా వ్యాఖ్యానిస్తుంటే, చాలా మంది కార్యకర్తలు మాత్రం స్పష్టం చేస్తున్నారు -- సమస్య భవనంలో కాదు... వ్యవహార శైలిలో ఉందని.

క్యాంప్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉందా? ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలు ప్రజా ప్రతినిధులు క్యాంప్ కార్యాలయంలో ఎందుకు కనిపించడం లేదు?

ప్రజా సమస్యలు వినడానికి నిర్దిష్ట సమయం ఎందుకు లేదు? కార్యకర్తలు నాయకులను కలవాలంటే వ్యక్తిగత నివాసాల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు?

ఓటేసిన ప్రజలకు మన నాయకుడు మన మధ్య ఉన్నాడు అనే నమ్మకం కలగాలంటే కార్యాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందేకదాపదవుల పంచాయితీ -- సిద్ధాంతాల స్థానంలో వర్గ రాజకీయాలా? గడిచిన రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలో

వర్గాలుగా విడిపోయిన నాయకత్వంఒకరు పార్టీలోకి వస్తే రాజీనామా చేస్తామని బెదిరింపులుబహిరంగ విమర్శలు

వ్యక్తిగత విమర్శల స్థాయికి దిగజారిన రాజకీయాలుఇవి పార్టీ క్రమశిక్షణను దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ వనరుల వినియోగంపై ప్రశ్నలు ప్రజా వేదికల్లో వినిపిస్తున్న అభిప్రాయాల ప్రకారం,ప్రజా సమస్యల కంటే పదవుల పరిరక్షణే ప్రాధాన్యమైందా? అనే సందేహాలుఉత్పన్నమవుతున్నాయి. ఈ ప్రశ్నలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత జిల్లా నాయకత్వంపైనే ఉంది. అసలు సమస్య ఎక్కడ? పైస్థాయి నాయకుల మధ్య సమన్వయ లోపమా? లేక కింది స్థాయి నాయకుల అధిక ఆశలా? లేక వ్యవస్థపరమైన లోపమా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికితేనే పార్టీ భవిష్యత్తు దిశ స్పష్టమవుతుంది. ప్రజాస్వామ్యవాదుల రాజకీయ పరిశీలకులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హెచ్చరికల ద్వారా ఒకే మాట చెబుతున్నారు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, కార్యాలయ వ్యవస్థను బలోపేతం చేసి, వర్గపోరాటాల కు ముగింపు పలకాలి. లేకపోతే ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుంది

వాస్తు దోషం ఉందా లేదా అన్నది పక్కన పెడితే వైఖరిలో మార్పు అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. క్యాంప్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచి,కార్యకర్తల కు గౌరవం ఇచ్చి,సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తేనే వనపర్తి కాంగ్రెస్ మళ్లీ ప్రజల నమ్మకాన్ని పొందగలదని కాంగ్రెస్ అభిమానులు అంటున్నారు.

## హిందువుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి







**ఆమనగల్లు, ఫిబ్రవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హిందూ బంధువుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. గురువారం మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో బిజెపి జెండా ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. తన స్వార్థం కోసం కాకుండా హిందూ సమాజం కోసం రాజ్యాలతో ఉద్యమాలు చేసి సమాజ స్థాపనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. బిజెపి జెండా నరేంద్ర మోడీ అండ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగం శ్రీను, వల్లభు దాసు వీరేష్ గౌడ్, మేకం కృష్ణ, గోరేటి నరసింహ, చెక్కల లక్ష్మణ్, కేకే శ్రీను, సత్యనారాయణ, శేఖర్ గౌడ్, అంజయ్య, బాల్రాజ్, శేఖర్, గణేష్, శ్రీను, అరుణ్, తిరుపతిరెడ్డి, రవి గౌడ్, సాయి, విజయ్ చంద్రర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ ధైర్యం, దేశభక్తి, స్వరాజ్య స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకం

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ .



**దేవరకొండ ఫిబ్రవరి 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** శివాజీ మహారాజ్ ధైర్యం, దేశభక్తి, స్వరాజ్య స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ర్యాలీనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు.విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.

## పాత బజార్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఘన సన్మానం



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లకు పాత బజార్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో గురువారం చిరు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నలుమాచు విజయ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, అదన ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సురేష్ కార్పొరేటర్లకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం కాలనీ అభివృద్ధి సమస్యలను కార్పొరేటర్ల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, సురేందర్, భూమయ్య, అంజని ప్రసాద్, మారుతి, మోహన్, పురుషోత్తం, రంజిత్, మనీ, దీక్షిత్, విశ్వనాథం, శ్రీధర్, తిరుపతి, అభిషేక్, బోన్ సాయి, కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన తహసిల్దార్ కార్తీక్ కుమార్



**వెల్దండ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ కార్తీక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్శనలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత, రమేష్, ఆర్.ఐ. శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య--స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష సమావేశం




**మహబూబాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, స్త్రీ--శిశు సంక్షేమ శాఖలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మాతా--శిశు మరణాలను తగ్గించేందుకు, భ్రూణహత్యలను నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. లింగ నిర్ధారణ నేరమని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా తనిఖీ చేసి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, సిడిపిఓలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేసి పిసిపిఎన్డిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహారం, విద్యా బోధన అందించడంతో పాటు స్త్రీ--శిశు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ప్రతి నెల ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంక్షేమ శాఖ అధికారి సబిత, సిడబ్ల్యూసి చైర్పర్సన్ నాగవాణి, మండల వైద్యాధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.




## పీర్జాదిగూడలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పీర్జాదిగూడ, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ పరిపాలనలో న్యాయం, సమానత్వం, ప్రజల సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయని, మహిళల గౌరవం కాపాడటం, రైతులు--సైనికుల సంక్షేమంపై దృష్టి పెట్టడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. కఠిన పరిస్థితుల్లో తెలివైన వ్యూహాలతో శత్రువులను ఎదుర్కొని స్వరాజ్యాన్ని స్థాపించారని, ఆయన జీవితం దేశభక్తి కార్యరూపం అని అన్నారు. ప్రస్తుతం యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సమాజ సేవలో ముందుండాలని, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వినాయక్, శ్రీను, నాగేశ్వర్, శ్యామ్, గోవింద్, అమర్, శ్రీకాంత్, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.


## మోడల్ కూరగాయల మార్కెట్‌ను వ్యాపారస్తులకు తక్షణమే కేటాయించాలి

-- సిపిఐ కౌన్సిలర్ అజయ్ సారధి రెడ్డి



**మహబూబాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో నిర్మించిన మోడల్ కూరగాయల మార్కెట్‌ను వ్యాపారస్తులకు తక్షణమే కేటాయించాలని సిపిఐ కౌన్సిలర్ బి. అజయ్ సారధి రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.గాంధీ పార్కులో కూరగాయలు అమ్ముతున్న వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రా తీసి నూతన మార్కెట్ స్థలాన్ని కేటాయించకపోవడం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. మిగిలిన పనులు, నీటి సౌకర్యం వంటి అవసరాలను త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారస్తులను మోడల్ మార్కెట్‌లోకి తరలించాలని కోరారు.ఈ సమస్యపై కమిషనర్ స్పందిస్తూ, తక్షణమే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఐ కౌన్సిలర్ రేషపల్లి నవీన్, వ్యాపారస్తులు గీసగాని కుమార్, చీకటి తిరుమలేష్, మేదరమెట్ల వెంకటరాములు, గుర్రం వెంకన్న, శ్రీరామ్ కిరణ్, బిక్కి సాయి, మంద రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం



**మహబూబాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ప్లేస్‌మెంట్ డ కెరీర్ ఎక్స్‌పో -- 2026 విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి లేబర్‌నెట్ ఫౌండేషన్, జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ మద్దతు అందించాయి. మొత్తం 240 మంది విద్యార్థినులు పాల్గొనగా, యంగ్ ఇండియా, టెక్ మహీంద్రా, టెలిపెర్ఫార్మెన్స్, మెడ్‌ప్లస్, శ్రీరామ్ ఫైనాన్స్ వంటి ప్రముఖ సంస్థలు నియామక ప్రక్రియ నిర్వహించాయి.ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 116 మంది విద్యార్థినులు జాయినింగ్ ఆర్డర్లు పొందగా, మొత్తం 48% ప్లేస్‌మెంట్ సాధించబడింది.ఆర్.సి.ఓ శ్రీమతి పి. రత్నకుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. బిందు మాధురి మాట్లాడుతూ, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. శోభాదేవి సమన్వయం, జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ రజిత సహకారం, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ సెల్, డీఈఈటీ, ఈడీసీ, కంపెనీల హెచ్.ఆర్. మేనేజర్ల సమిష్టి కృషితో ఈ విజయాన్ని సాధించామని ఆనందం వ్యక్తం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం సమక్షంలో కార్పొరేటర్ వేణు ప్రసాద్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరంలోని 29వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన సోమిడి వేణు ప్రసాద్‌ను గురువారం ఆయన కార్యాలయంలో విజయీభవ గణేష్ వీధి, కిసాన్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కాలనీ సమస్యలను సంఘం నాయకులు విన్నవించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ వేణు ప్రసాద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బళ్ళు శ్రీనివాస్, కన్న రవీందర్, బండ లచ్చన్న, బొడ్ల శ్రీనివాస్, తాటిపెల్లి సతీష్ బాబు, బొందుగుల హరి, శేఖరయ్య, బండ శ్రీనివాస్, నాగమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులు





**ఎలిగేడు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరీసా కాలేజీలో మండలంలోని నూతనంగా గెలుపొందిన సర్పంచులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గురువారంతో ఈ శిక్షణ విజయవంతంగా ముగిసింది. సర్పంచుల విధులు, బాధ్యతలు, హక్కులు వంటి అంశాలపై అధికారులు వివరించారని పాల్గొన్న సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం మా కుటుంబం

-ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం.
-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .



**దేవరకొండ ఫిబ్రవరి 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ సందర్భంగా గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ రోడ్ షో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మరియు కుటుంబ సమేతంగా పాల్గొని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు..ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. దేవరకొండ మున్సిపల్ లో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన దేవరకొండ ప్రజలకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం వేలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద--మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు.ఈ విజయం బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్న ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో దేవరకొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ షాహాజీ భోంసలే మహారాజ్ జయంతి వేడుకలు





**పెద్దపల్లి/గన్నేరువరం/శంకరపట్నం , ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు, స్వరాజ్యం కోసం చేసిన త్యాగాలు హిందూ సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన బాటలో నడిచి హిందువులంతా సంఘటితమవ్వాలని పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తాడికల్ పెద్దమ్మ దేవాలయం నుండి కేశవపట్నం బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత ఉత్సాహంగా పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే మొఘల్ సామ్రాజ్యానికి సవాలు విసిరి హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన మహానుభావుడని, ఆయన ధర్మ పరిరక్షణ కోసం చేసిన పోరాటం చరిత్రలో





స్వర్ణాక్షరాలతో నిలిచిపోయిందని పేర్కొన్నారు. గన్నేరువరం మండల మైలారం గ్రామంలో హిందూ సామ్రాట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. అధ్యక్షుడు బొమ్మ మహేష్ జెండా ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రొజెక్టర్ ద్వారా శివాజీ మహారాజ్ జీవితానికి సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు.అదే మండలంలోని మాదాపూర్ గ్రామంలో చత్రపతి యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. సర్పంచ్ మాదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ హైందవ ధర్మ స్థాపనకై పోరాడిన యోధుడని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## కొండపాక నుండి కోటి తలంబ్రాల దీక్ష ప్రారంభం

**కొండపాక, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భద్రాచల సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన తలంబ్రాలు వినియోగించబడతాయి. ఈ తలంబ్రాల దీక్ష కార్యక్రమం సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామంలోని మార్కండేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమవుతుందని రామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు.ఇప్పటికే నాలుగోసారి మూడు క్వింటాళ్ల గోటి తలంబ్రాలను కళ్యాణానికి అందించే భాగ్యం



కలిగిందని ఆయన పేర్కొన్నారు. గురువారం మార్కండేయ దేవాలయంలో జరిగిన సమావేశంలో వందలాది భక్తులు పాల్గొన్నారు.రామరాజు మాట్లాడుతూ, ఈ దీక్షలో స్త్రీ--పురుష భేదం లేకుండా అందరూ పాల్గొనాలని, మనం లేకున్నా మనం ఒలిచే తలంబ్రాలు కళ్యాణంలో ఉంటే అపారమైన పుణ్యం కలుగుతుందని అన్నారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని, తెలంగాణ వ్యాప్తంగా రామభక్తులకు ఈ మహా భాగ్యం కలుగజేస్తున్నానని తెలిపారు.ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయం భక్త బృందం రామకోటి రామరాజును ఘనంగా సన్మానించింది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నగునూరులో గురువారం చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు కే. రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, సమాజానికి చట్టాలపై అవగాహన అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు చట్టాలపై అవగాహన ప్రాథమికమని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా సురక్షిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. న్యాయవాదులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే బెయిల్ రావడం అసాధ్యమని, కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఐటీ చట్టం ప్రకారం సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాలు




పంపినా, ఇతరులను కించపరిచినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, వేధింపులకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. న్యాయం ధనవంతులకే కాకుండా పేదలకు కూడా ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ విద్యార్థులు ఎంపిక





గంగాధర, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు. 10వ తరగతి విద్యార్థి మంచికట్ల నందకిషోర్ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఫిబ్రవరి 20 నుండి 22 వరకు జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. 9వ తరగతి విద్యార్థి మాలె కళ్యాణ్ అదే తేదీల్లో నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి ఖో-ఖో ఛాంపియన్‌షిప్‌లో పోటీ చేయనున్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉపసర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో ధమ్మని రాము, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రఘురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# పదోవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


**- కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వచ్చే నెల 14 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న నెల రోజులు విద్యార్థుల సన్నద్ధతకు కీలకమని పేర్కొన్నారు. ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను సందర్శించి విద్యార్థులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేసి, అవసరమైతే ప్రత్యామ్నాయంగా మరొకరికి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు.



విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరై, గైర్హాజరు కాకుండా చూడాలని, హాస్టల్ విద్యార్థులు అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లకుండా చూడాలని సూచించారు. అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్, డీఈవో అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు నిర్వహించామని, వాటి ప్రగతి నివేదికల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు సాధించాలని విద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష నిర్వహించారు. వేతన బిల్లులు మినహా అన్ని చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సబ్ ట్రెజరీ అధికారులు బిల్లులను ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపాలని ఆదేశించారు. అలాగే వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొని శ్రీవర్ధన్ రెడ్డి వారిని సన్మానించారు. కరీంనగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పదేళ్లుగా అధికారంలో ఉన్న భారత్ రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని బీజేపీ ఘన విజయం సాధించడం చారిత్రాత్మకమని వారు పేర్కొన్నారు. కరీంనగర్‌లో బీజేపీ జెండా ఎగురవేసి తన నాయకత్వ సామర్థ్యాన్ని బండి సంజయ్ కుమార్ మరోసారి నిరూపించారని కొనియాడారు. ఈ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, తెలంగాణలో బీజేపీ మరింత బలపడే దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# అన్నప్రసాద కార్యక్రమానికి వంట పాత్రలు అందజేసిన బొడ్ల వారి కుటుంబం





**మహబూబాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల శ్రీ షిరిడి సాయి మందిరంలో ప్రతి గురువారం మధ్యాహ్నం కాకడ హారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మందిర కోశాధికారి బొడ్ల రామకృష్ణ--నర్మద దంపతుల ప్రథమ పుత్రుడు జశ్వంత్ సాయి--స్వప్న దంపతులు సుమారు రెండు లక్షల రూపాయల విలువైన వంట పాత్రలను అందజేశారు. సాయిబాబాపై ఉన్న భక్తిని వారు ఈ విధంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా మందిర కమిటీ సభ్యులు బొడ్ల కుటుంబంపై బాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు







**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు గురువారం మాసాబ్‌ట్యాంక్‌లోని సోషల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయ సిబ్బంది కేక్ కట్ చేసి, శాలువా కప్పి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ, శ్రీధర్ క్రమశిక్షణకు మారుపేరని, అంకితభావంతో విధులు నిర్వహించడంలో దిట్ట అని కొనియాడారు. ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీధర్ మాట్లాడుతూ, ఎస్సీ విద్యార్థుల సంక్షేమం కోసం తాను శాయశక్తులా కృషి చేస్తున్నానని, సిబ్బంది సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు రమాదేవి, సల్మాబాను, అసిస్టెంట్ డైరెక్టర్లు సుబ్బలక్ష్మి, పి. శ్రీనివాస్, సూపరింటెండెంట్లు, రాష్ట్ర మినిస్టర్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలి

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అరె కటిక సంఘం ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణ ముఖ్య కూడలిల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, అనంతరం శివాజీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ధీరత్వానికి, రాజ్యనీతికి నిలువుటద్దమని, ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలని, శివాజీ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్యం స్థాపించి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న ఘనతను గుర్తుచేస్తూ, ఆయన పరాయి స్త్రీలను తల్లులుగా గౌరవించిన ఉన్నత సంస్కృతి నేటికీ ఆదర్శమని అన్నారు. గెరిల్లా యుద్ధతంత్రాన్ని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, బీజేపీ నేతలు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రిస్, పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఇల్లంతకుంట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, రైతు వేదిక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ, విగ్రహ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతగిరి గ్రామంలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రేపాక గ్రామంలో ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు. సోమారంపేటలో బస్ షెల్టర్, హనుమాన్ టెంపుల్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఎస్సీ కాలనీలో





ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. వెంకట్రావుపల్లిలో అంగన్వాడీ భవనం పనులకు శంకుస్థాపన చేసి, గూడెపుపల్లిలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, తీగల భాగ్యలక్ష్మి, జ్యోతి, సర్పంచులు మామిడి రాజు, నేరెళ్ల విజయ్, కేతిరెడ్డి భారతీ లక్ష్మారెడ్డి, చల్ల నవీన్ రెడ్డి తో పాటు గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసియన్ పెయింట్ ఏజెన్సీ ఓనర్స్ డ్రైవర్ల సమ్మె

**గన్నేరువరం, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సదాశివపల్లి వద్ద ఉన్న ఏసియన్ పెయింట్ గోదాంలో సరుకు రవాణా చేసే వాహనాల లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు పెంచాలని డ్రైవర్లు, ట్రాన్స్పోర్టర్లు విన్నవించినా యాజమాన్యం పోటీ కార్మికులను, వాహనాలను వినియోగిస్తూ కార్మిక హక్కులను ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ కరీంనగర్ జిల్లా ఆల్ పెయింట్ ఏజెన్సీ ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభమైంది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి మాట్లాడుతూ, 15 రోజుల క్రితం ఏసియన్ పెయింట్ మేనేజర్‌కు డిమాండ్ల నోటీసు ఇచ్చినా,




దానిని స్వీకరించకుండా చించి వేసారని, పోటీ కార్మికులను వినియోగించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనిని నిరసిస్తూ డ్రైవర్లు సమ్మెలోకి వెళ్లారని చెప్పారు. డ్రైవర్ల డిమాండ్లలో లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీల పెంపు, రూట్ దూరానికి అనుగుణంగా టన్ను రవాణా కిరాయిలు పెంచడం, 3.5 టన్నుల వాహనాల పరిమితి, ప్రతి డ్రైవర్‌కు యజమాని ఇన్సూరెన్స్ చేయించడం, లోడింగ్‌కు హెల్పర్‌ను సమకూర్చడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కామల్ల మహిపాల్, కార్యదర్శి కీసర మల్లేశం, కోశాధికారి ఉత్తమల్ల వెంకటేష్, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, కమిటీ సభ్యులు కొత్తకొండ మహేష్, రమేష్, భాస్కర్, రాజశేఖర్, కళాధర్, అరుణ్, సంజీవ్, రమేష్, విజయ్‌తో పాటు 60 మంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్పొరేటర్ల సమావేశం

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్పొరేటర్లు, సీనియర్ నేతలతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థను నడిపించడంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ నగరాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి మీడియాతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఫోర్త్ ఎస్టేట్ భాగస్వామ్యం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ అబద్ధపు వాగ్దానాలతో నగరపాలక సంస్థ గెలిచిందని, కానీ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సమిష్టిగా పోరాడి నగరాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తామని అన్నారు. గతంలో అవినీతిమయమైన పాలన మళ్లీ రాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో



ముందుండి పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో నగరానికి అభివృద్ధి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నేత ఆకుల నర్మదా నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడుస్తున్నందున మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో ప్రజలు మెచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావుపై డిప్యూటీ మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వెలిచాల జగపతిరావు తీసుకువచ్చిన పథకాల వల్లే నగరంలో మంచినీటి సరఫరా వంటి అభివృద్ధి కొనసాగుతోందని గుర్తుచేశారు. డిప్యూటీ మేయర్ ముసుగుతో నగరాన్ని అవినీతి మయం చేసే పరిస్థితి ఉందని, ప్రజలను కాపాడే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, గుమ్మడి రాజకుమార్, గంట శ్రీనివాస్, పడాల అజయ్, కాంతార జగన్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, చాడగోండ కవిత బుచ్చిరెడ్డి, ఆకుల నందిని ఉదయ్, కళ్లేపెల్లి శారద బాలరాజు, మహమ్మద్ ఆఫ్రీన్ ఇక్రమ్, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీజేపీపై నిప్పులు చెరిగిన అనిల్ కుమార్ గౌడ్

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్ గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. మా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా రాజీనామా చేసి ఎన్నికల క్షేత్రంలో నిలబడతారని, ఎవరి బలం ఏంటో ప్రజలు తేల్చుతారని అన్నారు. బీజేపీ పార్టీ అబద్ధపు వాగ్దానాలతో మేయర్ పీఠం దక్కించుకుందని, కానీ నగరాన్ని అభివృద్ధి చేయడం వారి బాధ్యత అని పేర్కొన్నారు. గత



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి ఘనంగా జరిగిందని, గంగుల కమలాకర్, వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. గుగ్గిల రమేష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శిస్తూ, ఆయన గంగుల కమలాకర్ సహకారంతోనే ప్రజలకు తెలిసిన వ్యక్తిగా మారారని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని బిజెపి పార్టీలో చేర్చుకోవడం వల్ల బండి సంజయ్ ఇమేజ్ దెబ్బతింటుందని అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కుంటుపడితే ఊరుకోమని, బీఆర్ఎస్ పార్టీ సైనికులుగా పోరాడతామని హెచ్చరించారు. గంగుల కమలాకర్‌ను విమర్శించే దమ్ము ఎవరికీ లేదని, మరోసారి ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అనిల్ కుమార్ గౌడ్‌తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వీ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, మీర్ షౌకత్ అలీ, దీకొండ కులదీప్ వర్మ, బొంకూరి మోహన్, గంగాధర చందు, బొనకుర్తి సాయి, వడ్లకొండ పర్శరాం, గుర్రం మహేందర్, సొన్నాయిల దినేష్, అన్వేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



ఎలిగేడులో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు పాల్గొన్న సర్పంచ్ కప్పల ప్రవీణ్



ధూళికట్టలో హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు

**ఎలిగేడు, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంతో పాటు ధూళికట్ట గ్రామంలో గురువారం హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందూ వాహిని సభ్యులు డీజే సౌండ్‌లతో బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదురించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా యోధుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో హిందూ యువత శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఐక్యంగా ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# అంగన్వాడీల సేవలు సమాజానికి అత్యంత కీలకం

## -- మేయర్ కొలగని శ్రీనివాస్



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అంగన్వాడి సేవలు నేడు సమాజానికి అత్యంత కీలకమని,బాలబాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి సేవలు అందించడంలో అంగన్వాడీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. కోతి రాంపూర్ పరిధిలో జరిగిన ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లు వంటి పౌష్టికాహారం సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, మహిళలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి, భూమయ్య, డీడబ్ల్యూ ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ సబిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నిరాశ్రయ కుటుంబానికి బసగా ఎంపీ కార్యాలయం



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తమిళనాడు కాంచీపురం ఆలయ దర్శనానికి వెళ్లిన కరీంనగర్ రాంనగర్‌కు చెందిన ఓ కుటుంబం నగదు, లగేజీ సామగ్రి కోల్పోయి నిరాశ్రయులుగా మారింది. ఈ విషయం ఆలయ సిబ్బంది ద్వారా కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి చేరడంతో, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. మంత్రి సూచన మేరకు ఎంపీ కార్యాలయ సిబ్బంది బాధితులను క్షేమంగా కరీంనగర్‌కు రప్పించే ఏర్పాట్లు చేశారు. వారికి భోజన వసతి కల్పించి, రైలు టికెట్లు బుక్ చేసి ప్రయాణ ఖర్చులు అందజేశారు. బాధిత కుటుంబంలో ఒక బదిరుడు, ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. తక్షణమే స్పందించి సహాయం అందించినందుకు మంత్రి బండి సంజయ్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పీహెచ్సీని పరిశీలించిన జిల్లా వైద్య అధికారులు



**శెంకరపట్నం, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీతో కలిసి కేశపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్‌పేషెంట్ రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్, పిల్లల టీకాల నిల్వ కోసం ఉపయోగించే ఐఎల్ఆర్, దాని రోజువారీ టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. అవుట్‌పేషెంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, పీహెచ్సీ డెలివరీలను మెరుగుపరచాలని, గర్భిణీల చెకప్స్, అభా కార్డుల సృష్టి సంఖ్యను పెంచాలని సూచించారు. 13 ఏళ్ల పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన వారిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ప్రసూతి గది పరిశుభ్రతను పరిశీలించి, అందులో ఉండాల్సిన ప్రోటోకాల్ చార్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సంధ్యారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అరవై శాతం హాజరు నిబంధన పేరుతో వికలాంగ విద్యార్థి నర్సయ్యకు అన్యాయం




**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో నిర్వహించిన రెండవ ఇంటర్నల్ పరీక్షల సందర్భంగా సోషియాలజీ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులపై తీవ్ర అన్యాయం జరిగిందని విద్యార్థి సంఘాల జేఏసీ ఆరోపించింది. 60 శాతం హాజరు నిబంధన పేరుతో వికలాంగ విద్యార్థి నర్సయ్యకు పరీక్ష రాయనివ్వకపోవడం మానవత్వానికి విరుద్ధమని విద్యార్థులు పేర్కొన్నారు. నర్సయ్యకు మద్దతుగా సహ విద్యార్థులు పరీక్షలు రాయకుండా క్లాస్‌రూమ్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌ను కలిసిన విద్యార్థులు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ దురుసుగా మాట్లాడారని, నర్సయ్యను అవమానించారని విద్యార్థులు తెలిపారు. వికలాంగ విద్యార్థిని నీకు తల్లిదండ్రులు లేరని ప్రూఫ్ తీసుకురా అంటూ అవమానకరంగా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నర్సయ్యతో పాటు సోషియాలజీ మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ వెంటనే పరీక్షలు నిర్వహించాలని, వికలాంగ విద్యార్థిని అవమానించిన మాటలను అధికారులు వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## డిప్యూటీ మేయర్ ఛాంబర్ పై సిపిఐ అభ్యంతరం



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌కు ప్రత్యేక ఛాంబర్ ఏర్పాటు చేయడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం డిప్యూటీ కమిషనర్ ఖజా మొయినుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని డిప్యూటీ మేయర్ ఛాంబర్ కరీంనగర్‌లో ఏర్పాటు చేయడం తగదని, గత బిఆర్ఎస్ పాలనలో ఇదే విధంగా ఏర్పాటుచేయడం వల్ల అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం జరిగాయని గుర్తుచేశారు. అవినీతి రహిత పరిపాలన అందిస్తామని చెప్పే బిజెపి నేతలు అదే తప్పును పునరావృతం చేయడం ప్రజలకు మోసమని అన్నారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి ఛాంబర్ కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత శాఖకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నగర పాలక మేయర్ ప్రథమ పౌరుడు కాబట్టి మున్సిపల్ కార్యాలయంలో ఒక మేయర్‌కే ఛాంబర్ ఉండాలని, మిగతా కార్పొరేటర్లు అందరూ సమాన స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. నగర పాలక మేయర్ పదవి గెలుచుకున్న వారం రోజులు కాకముందే బిజెపి తప్పుడు విధానాలకు వెళ్తోందని, గతంలో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ఏర్పాటు పట్ల బిజెపి తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని ఇప్పుడు మరిచిపోయిందని ప్రశ్నించారు. ఈ వినతిపత్రం సమర్పణలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బీర్ల పద్మ, గామినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎముకలు విరిగితేనే నేరమట..

## గృహ హింసను చట్టబద్ధం చేసిన అఫ్గానిస్థాన్..!



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తాలిబన్‌ల ఏలుబడిలో ఉన్న అఫ్గానిస్థాన్ లో మహిళలపై అణచివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్కడ మహిళల హక్కుల ను కాలరాస్తూ.. ఎప్పటికప్పుడు అమానవీయ నిబంధనలను తీసుకువస్తున్నారు. తాజాగా మహిళలు, పిల్లలపై తీవ్ర వివక్ష చూపిస్తూ అరాచక చట్టాన్ని తెచ్చారు. ఇంట్లో పురుషుడి దాడిలో స్త్రీ ఎముకలు విరిగితేనే అది గృహహింస అవుతుందని, లేదంటే అది నేరమే కాదని పేర్కొంటూ గృహహింసను చట్టబద్ధం చేసింది. బయటికి గాయం కనిపించకుండా, రక్తస్రావం కాకుండా ఇంట్లోని మగవారు మహిళలను శారీరకంగా హింసించినా అది శిక్షార్హం కాదని కొత్త చట్టం చెబుతోంది. ఈ కొత్త నిబంధనలపై అఫ్గాన్ సుప్రీం లీడర్ హిబుతుల్లా అఖుంద్జాదా సంతకాలు చేశారు. ఈ చట్టం ప్రకారం ఒకవేళ పురుషుడు క్రూరంగా ప్రవర్తించడంవల్ల స్త్రీ ఎముకలు విరిగితే, గాయం బయటికి కనపడితే శిక్షపడుతుంది. అయితే ఆ శిక్ష కేవలం 15 రోజులు మాత్రమే కావడం గమనార్హం. అది కూడా తాను గృహహింసకు గురయ్యాయని మహిళ కోర్టులో నిరూపించగలిగితేనే. బాధిత మహిళ ఇలాంటి ఫిర్యాదు చేసేందుకు కోర్టుకు వెళ్లినప్పుడు వెంట ఆమె బాధ్యత చూసుకొనే పురుషుడు ఉండాలట. అలాగే న్యాయమూర్తికి ఆమె తన గాయాలను చూపించేటప్పుడు దుస్తులతో పూర్తిగా కవర్ చేసుకొనే ఉండాలట. భర్త భార్యను కొట్టి నేరం రుజువైనా 15 రోజుల శిక్ష అట. అదే ఒక వివాహిత తన భర్త అనుమతి లేకుండా బంధువుల వద్దకువెళ్తే మూడు నెలల జైలుశిక్ష పడుతుందట. ఈ కొత్త శిక్షాస్మృతిలో ఆర్టికల్ 9 ప్రకారం.. అఫ్గాన్ సమాజాన్ని నాలుగు విభాగాలుగా వర్గీకరించారు. మత పెద్దలు (ఉల్మా), ఉన్నతవర్గం (అష్రాఫ్), మధ్యతరగతి, దిగువ తరగతిగా సమాజాన్ని విభజించారు. ఈ మేరకు కొత్త పీనల్ కోడ్ ప్రకారం.. నేర తీవ్రతను బట్టి కాకుండా ఆయా వర్గాలను బట్టి శిక్షలు ఉంటాయి. 2009లో అప్పటి అఫ్గాన్ ప్రభుత్వం మహిళలపై హింసకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని ఈ కొత్త పీనల్ కోడ్ రద్దు చేసింది. 2021లో పౌర ప్రభుత్వాన్ని కూల్చివేసి తాలిబన్‌లు అధికారంలోకి వచ్చారు. అప్పటినుంచి మహిళల హక్కులను హరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఏఐ మనలను శాసించొద్దు.. మనమే ఏఐని శాసించాలి



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి (గ్రతీఅఎవ వీఅఅఅర్వతీ) నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ (హీూచీూఙ) విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్‌ను

## భారతీయ కార్మికులపై ఇజ్రాయెల్‌లో దాడి..



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇజ్రాయెల్‌లో భారతీయులపై దాడి జరిగింది. దీనికి సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది. ఈ వీడియోను కాంగ్రెస్ నేత పవన్ ఖేరా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ఇజ్రాయెల్‌లోని గాజా సరిహద్దు, అష్కెలాన్ ప్రాంతంలో మంగళవారం రాత్రిపూట ఈ ఘటన జరిగింది. ఇద్దరు భారతీయ కార్మికులు స్తానికంగా పని చేస్తున్నారు. వారు పని ముగించుకుని వెళు తుండగా, కొందరు ఇజ్రాయెల్‌కు చెందిన దుండగులు వారిని ఫాలో అవుతూ వెళ్లారు. అనంతరం ఒక పార్కులోకి చేరుకోగానే, అక్కడ ఆ ఇద్దరిపై దాడి చేశారు. ఉన్నట్లుండి, విచక్షణారహితంగా దాడి చేశారు. అలాగే వారి దగ్గర నుంచి నగదు వంటివి దోపిడీకి ప్రయత్నించారు. ఈ ఘటనలో బాధితుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలేవీ తెలియరాలేదు. కానీ, దీనిపై ఫిర్యాదు అందుకున్న ఇజ్రాయెల్ పోలీసులు దాడికి పాల్పడ్డవారిలో ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేశారు. వారిద్దరూ 19 ఏళ్లలోపు వారే. ఇది జాత్యాహంకార దాడి అని కొందరు విమర్శిస్తున్నారు. మరోవైపు.. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్ష పడేలా జోక్యం చేసుకోవాలని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్‌ను పవన్ ఖేరా కోరారు. బాధితులకు తగిన చికిత్స అందించాలని సూచించారు. అలాగే త్వరలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారని, ఈ సందర్భంగా భారతీయ కార్మికులపై దాడి, వారి భద్రత గురించి మోదీ చర్చలు జరపాలని పవన్ ఖేరా కోరారు. ఇక.. తాజా ఘటనలో నిందితులు ప్రీ ప్లాన్డ్‌గానే ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఇజ్రాయెల్‌లో విదేశీయులపై ఎక్కువగా దాడులు జరుగుతుంటాయి. వారిని సులభంగా టార్గెట్ చేయొచ్చన్నది అక్కడి వారి నమ్మకం. ఇజ్రాయెల్‌కు భారతీయులు ఉపాధి కోసం ఎక్కువగా వెళుతుంటారు. అక్కడ వేతనాలు ఎక్కువగా ఉండటం, ఆ దేశం భారతీయులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల మన కార్మికులు అక్కడికి వెళ్లి పని చేస్తున్నారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత పాలస్తీనియన్లను పనుల్లోకి తీసుకోవడం లేదు. దీంతో భారతీయులు తమ లైఫ్ రిస్క్ చేసుకుని మరీ ఇజ్రాయెల్‌లో పని చేస్తున్నారు.

## అకాండ భారతవనికై " చత్రపతి శివాజీ " కృషి



**దుబ్బాక -ఫిబ్రవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖండ భారతవాణి కోసం మరాఠా రాజ్యాధిపతి శివాజీ మహారాజ్ శక్తి వంచన లేకుండా కృషి చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, తునికి సురేష్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్, అన్నారు గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శివాజీ తల్లినైన జిజియబాయ్ స్ఫూర్తితో అకాండ రాజ్య స్థాపనకు కృషి చేశారన్నారు. రాజ్య పాలనలో ప్రజలు మత సామరస్యంతో హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా సుభిక్షంగా జీవించారన్నారు. తన రాజ్యంలో అన్ని మతాలు, కులాలకు సమాన ప్రాతినిథ్యం కల్పించారని, ఏ ఒక్క మతానికో కులానికో అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేదన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వరాజ్య పోరాటం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన శివాజీ త్యాగాలు దేశభక్తిని ఒకెత్తిశీచుతాయన్నారు. దుబ్బాక మున్సిపల్ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు సంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

# బిజినెస్


## మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్..
# దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీగా పతనం

వరుసగా మూడు రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్ పై ఏ క్షణంలోనైనా అమెరికాదాడి చేస్తుందన్న భయాలు.. ఫెడ్ వడ్డీ రేట్ల పై గందరగోళం కారణంగా సూచీలు పతనమయ్యాయి.ఇవాళ్టి పతనంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464



లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1,400 పాయింట్లకుపైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠస్థాయికి పడిపోయింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది.నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడవచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి.

## 'స్నాక్' యాప్ మూసేసిన స్విగ్గీ..
### లాభాలు లేకపోవడంతో ఏడాదికే క్లోజ్




ఫుడ్ అండ్ గ్రాసరీ డెలివరీ యాప్ తన 'స్నాక్' యాప్ సేవల్ని నిలిపివేసింది. గురువారం నుంచి ఈ యాప్ మూసి వేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. యాప్ ప్రారంభమైన ఏడాదికే ఇది క్లోజ్ అవ్వడం గమనార్హం. లాస్ట్ మినట్ ఫుడ్ డెలివరీ యాప్‌గా ఇది ప్రారంభమైంది. బెంగళూరు కేంద్రంగా 'స్నాక్' యాప్ గత ఏడాది జనవరిలో ప్రారంభమైంది.స్విగ్గీ సంస్థకు చెందినదే అయినప్పటికీ ఇది స్టాండలోన్ యాప్. 10 నుంచి 15 నిమిషాల్లో ఫుడ్ డెలివరీ చేయడం దీన ప్రత్యేకత. స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ కంపెనీకి పోటీగా ఉన్న జెప్టో.. జెప్టో కేఫ్, బ్లింకిట్ సంస్థ బిస్ట్రోను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో స్విగ్గీ కూడా 'స్నాక్' పేరుతో వాటికి పోటీగా యాప్ లాంఛ్ చేసింది. స్నాక్స్, బెవరేజెస్, మినీ మీల్స్, డెజర్ట్స్ వంటి ఈజీగా అందివ్వగలిగే ఫుడ్ ఐటమ్స్‌ను ఇది డెలివరీ చేసేది. హోటల్స్, రెస్టారెంట్స్, ఇతర స్టోర్స్‌కు ఐటమ్స్ సరఫరా చేసే సంస్థల నుంచి 'స్నాక్' ఆహారోత్పత్తుల్ని సేకరించి, వినియోగదారులకు చేరవేస్తుండేది. కానీ, ఈ సేవలకు సరైన ఆదరణ లభించలేదు. ఈ ఏడాది కాలంగా అనుకున్నంతగా లక్ష్యాన్ని చేరుకోలేదు.దీంతో నిర్వహణ, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎక్కువ కావడంతో 'స్నాక్' యాప్‌ను మూసేయాలని నిర్ణయించుకుంది. అలాగే ఇతర వ్యాపార అవకాశాలపై దృష్టి పెట్టాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో ఈ రోజు నుంచి ఈ సేవలు నిలిచిపోయాయి. అయితే, తాము మాత్రం ప్రయోగాలు చేయడం ఆపబోమని స్విగ్గీ సంస్థ ప్రకటించింది.

# బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్



బంగారం ప్రియులకు అలర్ట్.. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు ఫిబ్రవరి 19 గురువారం మళ్ళీ పెరిగాయి. జనవరి నెలలో అమాంతం పెరిగి పసిడి ప్రియులకు షాకిచ్చిన బంగారం ధర ఫిబ్రవరి నెల వచ్చేసరికి ఒక్కసారిగా పడిపోయింది. పెట్టుబడిదారులు లాభాలు బుకింగ్ చేసుకోవడంతో బంగారం ధర మార్పులకు లోనైంది. డాలర్ విలువ పుంజుకోవడంతో ఇన్వెస్టర్లు పెట్టుబడులను డాలర్ ఆధారిత ఆస్తుల వైపు మళ్లించారు. దీంతో బంగారం మార్కెట్లో ఒత్తిడి ఏర్పడింది. పసిడి ధరలు నేల చూపులు చూశాయి. అయితే తాజాగా ధరలు మళ్లీ పైకి ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో గురువారం 24 క్యారెట్ల బంగారంపై రూ.2,290లు పెరిగి 10 గ్రాముల బంగారం రూ.1,56,490లకు చేరింది. 22 క్యారెట్ల బంగారంపై రూ.2,100 పెరిగి రూ.1,43,450లు పలుకుతోంది. వెండిధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండిపై రూ.10,000లు పెరిగి రూ.2,70,000 లకు చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో గురువారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,640 దగ్గర ట్రేడవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర రూ.1,43,600 పలుకుతోంది. ముంబై, కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం రూ.1,56,490 ఉంటే, 22 క్యారెట్ల బంగారం రూ.1,43,450 పలుకుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,58,180 ఉంటే, 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ.1,45,000 గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,56,490 ఉంటే, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,450 లు పలుకుతోంది. కిలో వెండి ధర రూ.2,70,000లుగా కొనసాగుతోంది. ఈ ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు.. బంగారం కొనడానికి వెళ్లేముందు ధరలు మరోసారి చెక్‌చేసుకొని వెళ్తే మంచిది.

# స్పోర్ట్స్

## వరల్డ్‌కప్‌లో డేంజర్‌బెల్స్..
# శ్రీలంకను చిత్తుగా ఓడించిన జింబాబ్వే..!

ప్రపంచకప్‌లో జింబాబ్వే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఇంటికి పంపిన ఆఫ్రికా జట్టు మరో సంచలనం ఈసారి శ్రీలంకను చిత్తు చేసింది. నాకౌట్‌కు అజేయంగా దూసుకెళ్లాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. బౌలర్ల కృషిని నిలబెడుతూ.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా(45)లు చెలరేగిపోగా.., పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక ఛేదనతో రికార్డు నెలకొల్పింది. తద్వారా ఆసీస్‌పై విజయం గాలివాటం కాదని.. తమలో విజయకాంక్ష రగులుతూనే ఉందని పెద్ద జట్లకు హెచ్చరికలు పంపింది సికిందర్ రజా బృందం. ప్రపంచకప్‌లో ఆడడమే కాదు అద్భుత విజయాలతో వార్తల్లో నిలుస్తోంది జింబాబ్వే. రెండో లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 23 పరుగుల విజయంతో అందర్నీ ఆశ్చర్యపరిచిన ఆఫ్రికా జట్టు.. చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంకపై పంచ్ విసిరింది. ఆల్‌రౌండ్ షోతో ఆతిథ్య జట్టును కట్టడి చేసిన జింబాబ్వే.. ఛేదనలోనూ దుమ్మురేపింది.ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్(63




నాటౌట్), మరుమణి(34)లు లంక బౌలర్లను ధీటుగా ఎదుర్కొని.. శుభారంభమిచ్చారు. దూకుడే మంత్రగా చెలరేగిన ఈ జోడీ పవర్ ప్లేలోనే 54 రన్స్ పిండుకుంది. ఎట్టకేలకు ఈ ద్వయాన్ని వెల్లలాగే విడదీసినా.. సికిందర్ రజా(45) వస్తూనే తుఫాన్‌లా ముంచెత్తాడు. ఎదుర్కొన్నది 26 బంతుల్లో అయినా.. ఎడాపెడా బౌండరీలు బాదిన రజా.. లంక నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. అతడి విధ్వంసానికి హేమంత తెరదించగా.. ముసెకీవా(1) గాల్లోకి లేపిన బంతిని శనక డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు. నాలుగో వికెట్ పడినా అప్పటికి జింబాబ్వే విజయానికి10 రన్స్ కావాలి. మున్యోంగా(8 నాటౌట్).. చివరిబంతికి సింగిల్ తీశాడు. చివరి ఓవర్లో 8 రన్స్ కొట్టాల్సిరాగా.. థీక్షణ వేసిన తొలి బంతికి మున్యోంగ మిడ్‌వికెట్‌లో సిక్సర్ బాదేశాడు. రెండో బతికి సింగిల్.. విక్టరీ రన్ కొట్టాడు. అంతే.. వికెట్ల 6 తేడాతో జింబాబ్వే జయభేరి మోగించింది.

**నిశాంక హాఫ్ సెంచరీ..**


చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక(62) అర్ధ శతకంతో చెలరేగాడు. వేదికగా జింబాబ్వే బౌలర్లను ఉతికేస్తూ అర్ధ శతకంతో కదం తొక్కాడు. బ్లెస్సింగ్ ముజరబని(2-38), ఎవాన్స్(2-35) మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటతో పరుగులు కట్టడి చేసినా.. పవన్ రత్ననాయకే(44) మెరుపు ఇన్నింగ్స్ ఆడడాడు. చివరి ఓవర్లో దునిత్ వెల్లలాగే(15 నాటౌట్) మూడు బౌండరీ బాదగా శ్రీలంక 178 స్కోర్ చేసింది.

# టీమిండియాకు సెహ్వాగ్ వార్నింగ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాను మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ హెచ్చరించాడు. సూపర్-8 దశలో అసలు సిసలు సవాల్ ఎదురువుతుందని తెలిపాడు. ఇప్పటి వరకు టీమిండియాకు గట్టి పోటీ ఎదురవ్వలేదని, బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపిస్తుందన్నాడు. బౌలింగ్‌పై తక్షణ సమీక్ష చేయాలని సూచించారు.నెదర్లాండ్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించి అజేయంగా సూపర్-8కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 176 పరుగులు చేయడం భారత బౌలింగ్ బలహీనతను బయటపెట్టిందని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.'ఇప్పటి వరకు భారత్‌కు అసలైన సవాలు ఎదురవ్వలేదు. తొలి మ్యాచ్‌లో తడబడినా.. తర్వాత నిలకడైన ఆటతీరు కనబరిచింది. అసలైన పరీక్ష సూపర్ 8 దశలోనే ఎదురుకానుంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో భారత్ 193 పరుగులు చేసినా.. 176 పరుగులు సమర్పించుకుంది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన జట్టు బౌలింగ్ విభాగంపై ఫోకస్ పెట్టాలి.బౌలింగ్ విభాగం బలోపేతం చేయడంపై సమాలోచనలు చేయాలి. అభిషేక్ శర్మ, శివమ్ దూబె వంటి పార్ట్‌టైమ్ బౌలర్లను పెద్ద జట్లపై వాడటం ప్రమాదం. వారు ఒక ఓవర్‌లో 15 పరుగులు ఇస్తే మ్యాచ్ మూమెంటమ్ మారిపోతుంది. కాబట్టి భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి రిస్క్‌లు తీసుకోకూడదు.'అని వీరేంద్ర సెహ్వాగ్ సూచించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఏడుగురు బౌలర్లను ఉపయోగించింది. ప్రధాన బౌలర్లు బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 53 పరుగులు ఇవ్వగా.. ఇతర బౌలర్లు 11 ఓవర్లలో ఏకంగా 123 పరుగులు సమర్పించుకున్నారు. ఇది ఆందోళన కలిగిస్తోంది. అయితే మ్యాచ్ అనంతరం ఈ వ్యవహారంపై సూర్యకుమార్ యాదవ్ స్పందించాడు. మంచు ప్రభావం కారణంగా తమ బౌలర్లు పరుగులిచ్చుకున్నారని వెనకేసుకొచ్చాడు. సూపర్ 8 దశకు ముందు అందరికీ బౌలింగ్ ప్రాక్టీస్ కల్పించాలనే ఉద్దేశంలో బౌలింగ్ చేయించామని వివరణ ఇచ్చాడు. సూపర్ 8 దశలో టీమిండియా తమ తొలి పోరును పటిష్టమైన సౌతాఫ్రికాతో ఆదివారం అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది.

## ఏడు పరుగులకే 6 వికెట్లు..
## గెలవాల్సిన మ్యాచ్ అప్పగించిన టీమిండియా..!



సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. ఓపెనర్లు జార్జియా వోల్(88), బేత్ మూనీ(46)ల విధ్వంసంతో టీమిండియాకు సవాల్ విసిరిన ఆసీస్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్(36) పోరాడినా మిగతా బ్యాటర్లు విఫలమవ్వడం విజయావకాశాల్ని దెబ్బతీసింది. అష్లే గార్డ్‌నర్ (3-22) తిప్పేయగా 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది.ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. పేసర్లు రేణుకా సింగ్.. క్రాంతి గౌడ్‌లు ఆరంభంలోనే వికెట్ తీయకపోవడంతో ఓపెనర్లు జార్జ్ వోల్(88), బేత్ మూనీ(46)లు చెలరేగిపోయారు. పోటీపోటీగా బౌండరీలతో టీమిండియా బౌలింగ్ దళంపై విరుచుకుపడిన ఇద్దరూ.. తొలి వికెకు సెంచరీ భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన(31), షఫాలీ వర్మ(29)లు ధనాధన్ ఆడినా.. ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఆసీస్ సారథి మొలినెక్స్ ఓవర్లో షఫాలీ వెనుదిరగగా.. డేంజరస్ మంధానను కిమ్ గార్త్(2-16) పెవిలియన్ పంపింది. జెమీమా రోడ్రిగ్స్(4) ఇలా వచ్చి అలా వెళ్లగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(36), రీచా ఘోష్(19)లు కాసేపు పోరాడారు. కానీ.. హర్మన్‌ప్రీత్‌ను గార్త్ ఔట్ చేయడమే ఆలస్యం భారత జట్టు టకటకా వికెట్లు కోల్పోయింది.

**7 పరుగుల వ్యవధిలోనే**

హర్మన్‌ప్రీత్ వెనుదిరిగినా.. మన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు ఉన్నారులే గెలుస్తామనిపించింది. కానీ, అనూహ్యంగా హర్మన్ ఔటయ్యేసరికి 124-4తో ఉన్న టీమిండియా.. ఏడు పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. గార్డ్‌నర్ 3 వికెట్లతో రాణించగా.. 19 పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ పొట్టి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఫిబ్రవరి 21న అడిలైడ్ ఓవల్‌లో నిర్ణయాత్మక మూడో టీ20 జరుగనుంది.